# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 05 జనవరి 2024 9 పేజీలు



సూర్య

సూర్య దినపత్రికలో క్లాసిఫైడ్స్, అన్ని రకాల ప్రకటనలకు కొరకు సంప్రదించండి...

94929 83400


## మహిళలు, యువతులు నిర్భయంగా వేధింపులపై ఫిర్యాదు చేయవచ్చు

**పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి**

- జిల్లా షీ టీమ్ మొబైల్ నంబర్ 87126 70759, డయల్ 100 ను సంప్రదించండి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని పోలీస్ కమిషనర్ (మిగతా 2లో)



## ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల శ్రమ దోపిడి

- పనికి తగ్గ జీతాలు చెల్లించని సెక్యూరిటీ సంస్థ
- రికార్డుల్లో మాత్రం సక్రమంగా జీతాలు చెల్లింపు
- జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ సంస్థ నిర్వాకం

**సూర్య జగిత్యాల**

2లో..

### అంధులను ఆదర్శంగా తీసుకొని

## అద్భుతమైన విజయాలను సాధించవచ్చు

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పంచేంద్రియాలలో ప్రధానమైన కంటిచూపు లేకపోయిన అనుకున్న లక్ష్యాలను చేరుకొగలిగే అంధులను 10శాతం ఆదర్శంగా తీసుకున్న అసాద్యం అనుకునే గొప్పగొప్ప విజయాలను సొంతం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం లూయిస్ బ్రెయిలీ 215 వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల మరియు శాతవాహన యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ (మిగతా 2లో)






## కరీంనగర్ జిల్లాలో దారుణం

### యువతీపై కత్తితో దాడి చేసిన ప్రేమోన్మాది

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





2లో..

## మూసివేస్తామన్న యాజమానులు...

## ఆర్డర్ ఇస్తామన్న అధికారులు

- ఆర్డర్లు లేక సిరిసిల్ల టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల బందుకు నిర్ణయం
- గతంలో లాగే ఆర్డర్ ఇస్తామన్న చేనేత జోలి శాఖ అధికారులు
- పది రోజుల్లో కోటి 60 లక్షల మీటర్ల ప్రభుత్వ ఆర్డర్
- పరిశ్రమల యజమానులతో సమావేశమైన చేనేత జౌళి శాఖ అధికారులు




**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రభుత్వ ఆర్డరు లేక, ఉత్పత్తి చేసిన వస్త్రానికి గిరాకి లేక సిరిసిల్ల టెక్స్టైల్ పార్కులోని పవర్ లోన్ పరిశ్రమల బందు చేయాలని యజమానులు నిర్ణయించుకోగా, ప్రభుత్వ ఆర్డర్లను యధావిధిగా కొనసాగిస్తామని అధికారులు ప్రకటించారు. గతంలో మాదిరిగానే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్ వి ఎం వస్త్రాల ఉత్పత్తి ఆర్డర్ ను కొనసాగిస్తామని చేనేత (మిగతా 2లో)



### పక్షం రోజుల క్రితం తల్లి మృతి

## తట్టుకోలేక నేడు తండ్రి మృతి

- ధర్మారంలో విషాదం
- అనాథగా మారిన కూతురు,
- చందాలతో అంత్యక్రియలు

**సూర్య కోనరావుపేట**



2లో..

# మూసివేస్తామన్న యజమానులు... ఆర్డర్ ఇస్తామన్న అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

జవళి శాఖ రీజినల్ డైరెక్టర్ అశోక్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం టెక్స్టైల్ పార్కు పవర్లూమ్ పరిశ్రమల యజమానులతో అధికారులు సమావేశం అయ్యారు.సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తీపి కబురు అందించారు. గత కొంతకాలంగా ప్రభుత్వ ఆర్డర్లు నిలిచిపోయిన నేపథ్యంలో తిరిగి ప్రభుత్వ ఆర్ వి ఎం వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లను కొనసాగించనుంది. పది రోజుల్లో ప్రభుత్వ ఆర్ వి ఎం వస్త్ర ఉత్పత్తులకు ఆర్డర్లు అందించనున్నట్లు చేనేత జవళి శాఖ అధికారులు ప్రకటించారు. దీంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఊపిరి పీల్చుకోనుంది.రాష్ట్రంలో బిఆర్ఎస్ నేతృత్వంలోని ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడంతో సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమలో సందిగ్ధం నెలకొంది. గత ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన సిరిసిల్ల ఎమ్మెల్యే,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సిరిసిల్లలో నేత పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అందులో భాగంగా ప్రభుత్వంలోని అన్ని శాఖల ఉద్యోగులకు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందించే యూనిఫామ్ వస్త్రాన్ని సిరిసిల్లలో ఉత్పత్తి చేసేలా కృషి చేశారు. అంతేకాకుండా కేవలం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమనే దృష్టిలో ఉంచుకొని బతుకమ్మ



చీరల పథకాన్ని కూడా ప్రవేశపెట్టారు. అయితే అనూహ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన పగ్గాలు చేపట్టడంతో సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో సందిగ్ధం నెలకొంది.గతంలోలా ప్రభుత్వ ఆర్డర్లు వస్తాయో లేవో అన్నా అనుమానాలు వ్యక్తమయ్యాయి.ఈ నేపథ్యంలో సారంపల్లి లోని టెక్స్టైల్ పార్కు పవర్లూమ్ పరిశ్రమల యజమానులు వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు లేకపోవడంతో కొంతకాలం పాటు పరిశ్రమలు బందు చేయాలని నిర్ణయించుకున్నారు. పవర్లూమ్ పరిశ్రమల యజమానుల నిర్ణయం నేపథ్యంలో చేనేత జౌళి శాఖ అధికారులు స్పందించారు. గతంలో మాదిరిగానే సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమకు ప్రభుత్వ ఆర్ వి ఎం వస్త్రాల ఉత్పత్తి ఆర్డర్ యధావిధిగా కొనసాగుతుందని ప్రకటించారు. ఈ కోవలోనే బుధవారం టెక్స్టైల్ పార్కులో పరిశ్రమ యజమానులతో సమావేశమైన చేనేత జవళి శాఖ రీజినల్ డైరెక్టర్ అశోక్ రావు ప్రభుత్వ ఆర్డర్లు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు.మరో పది రోజుల్లో టెక్స్టైల్ పార్కులో 70 లక్షల మీటర్ల షర్టింగ్ వస్త్ర ఉత్పత్తికి ఆర్డర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే సిరిసిల్ల పట్టణంలోని పవర్లూమ్ పరిశ్రమకు కూడా మరో 80 లక్షల మీటర్ల షూటింగ్ వస్త్ర ఆర్డర్లను అందించనున్నట్లు వెల్లడించారు.

**-టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల బంద్ కొనసాగుతుంది.**

**- యజమానుల సంఘం అధ్యక్షులు అన్నల్దాస్ అనిల్.**

సిరిసిల్ల నియోజకవర్గం లోని సారంపల్లి టెక్స్టైల్ పార్కులో పవర్లూమ్ పరిశ్రమల బందు 15 రోజులపాటు కొనసాగించ్"నున్నట్లు పరిశ్రమల యజమానుల సంఘం అధ్యక్షులు అన్నల్దాస్ అనిల్ ప్రకటించారు. దేశవ్యాప్తంగా వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉండడంతో పాటు కోట్ల రూపాయల విలువచేసే వస్త్రాలు గిరాకి లేక గోడౌన్లలో మగ్గిపోతున్నా యన్నారు. ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చి ఉత్పత్తి ప్రారంభించడానికి నెల రోజుల సమయం పడుతు ందని, అప్పటివరకు పరిశ్రమను తాత్కాలి కంగా బంద్ చేయనున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంలో ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదని, ప్రభుత్వా న్ని తప్పు పట్టడం లేదని ఆయన వెల్లడించారు.

# ప్రభుత్వాసుపత్రిలో కార్మికుల శ్రమ దోపిడీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల శ్రమదోపిడి జరుగుతుంది. కార్మికులను సప్లై చేసే హక్కులు పొందిన సెక్యూరిటీ సంస్థ పనికి తగ్గ జీతాలు చెల్లించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు రికార్డుల్లో ఉన్నంతమంది కార్మికులు ఆసుపత్రిలో పనిచేయడం లేదని, సెక్యూరిటీ సంస్థ కార్మికుల సంఖ్యను ప్రభుత్వానికి పెంచిచూపి మోసగిస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ధరూర్ క్యాంపులోని మాత శిశు ఆరోగ్య కేంద్రాల్లో పేషంట్ కేర్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బందిని సప్లై చేయడం కోసం హైదరాబాద్ కు చెందిన ఓ సెక్యూరిటీ సంస్థకు ప్రభుత్వం టెండర్ ద్వారా బాధ్యతలు అప్పగించింది. సంబంధిత సెక్యూరిటీ సంస్థ ఒక్కో కార్మికునికి ప్రతిరోజు రూపాయలు 520 చొప్పున నెలలో 26 పని దినాలకు జీతం బ్యాంకు ద్వారా చెల్లించాలి, వారికి పిఎఫ్ సౌకర్యం కల్పించాలి. ఒక్కో కార్మికునికి 26 రోజులకు గాను రూపాయలు 13520లో వెయ్యి వరకు పిఎఫ్ ఖాతాలో జమచేసి మిగతా డబ్బులను కార్మికులకు బ్యాంక్ అకౌంట్ లో వేయాలి. అయితే సదరు సెక్యూరిటీ సంస్థ ఒక్కో కార్మికునికి రూపాయలు 10,500 మాత్రమే బ్యాంకులో ప్రతినెల జమచేసి పిఎఫ్ ఖాతాలో రూపాయలు 900 వరకు జమ చేస్తున్నట్లు తెలిసింది. అంటే ఒక్కో కార్మికుని వద్ద నుండి ప్రతినెల సుమారు 2000 చొప్పున మొత్తం 2,94,000 వరకు డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా రికార్డుల్లో 43 మంది పేషంట్ కేర్, 43 మంది సెక్యూరిటీ, 61 మంది శానిటేషన్ సిబ్బంది మొత్తం 140 ఉన్నట్లు చూపిస్తున్న సెక్యూరిటీ సంస్థ 140 లోపే కార్మికులతో పనులు నిర్వహిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

## అధికారుల పర్యవేక్షణ కరువు

జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తరచూ జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి వెళ్తున్నారు కానీ సెక్యూరిటీ సంస్థ మోసాన్ని పసిగట్టలేకపోతున్నారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొందరు అధికారులైతే తమ విధులను భారంగా ముగించి ఎప్పుడెప్పుడు తమ సొంత వ్యాపారాలు చూసుకుందామా అన్నట్లు వ్యవహరిస్తారు తప్ప సెక్యూరిటీ సంస్థను పర్యవేక్షించిన పాపాన పోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ సంస్థ కార్మికులకు చేసే మోసాలను అరికట్టి కార్మికులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టాలి**

**- వెన్న సురేష్ సి పి ఐ జిల్లా కార్యదర్శి**



జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలి. లేబర్ నిబంధనల ప్రకారం కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి. కార్మికులను సెక్యూరిటీ సంస్థ దోపిడీ కొనసాగిస్తే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి వారి సూచన మేరకు ఆందోళన చేపడతాం.

# మహిళలు, యువతులు నిర్భయంగా వేధింపుల పై ఫిర్యాదు చేయవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

అభిషేక్ మహంతి ఐపిఎస్ తెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటి ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు వేదింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటీజింగ్, ఫోక్సో, షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాలో అవగాహన కల్పించామన్నారు. జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ నెలలో షీ టీంకు 11 ఫిర్యాదులు అందాయని, వాటిలో 9 పెట్టి కేసులు, 3 కౌన్సిలింగ్,1 %ఖీ=×% నమోదు చేశామని, అలాగే 65 హాట్ స్పాట్స్ ని విసిట్ చేస్తూ, 28 అవర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు, షాపింగ్ మాల్స్ ప్రైవేట్ సంస్థల యందు వివిధ పనులకు వెళ్లే మహిళలకు వేదింపులకు గురైనట్లయితే షీ టీం ను సంప్రదించినవారి వివరాల గోప్యంగా ఉంచబడతాయని అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పురుషులకి మహిళల పట్ల సోదరీ భావం కలిగి ఉండాలని ఎవరైనా వేధింపులు చేస్తూ పట్టుబడినట్లైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించడం జరిగిందని . ఉజ్వలాపార్క్, బస్టాండ్ ప్రాంతంలో షీ టీం సభ్యులు డ్యూటీ చేస్తూ మహిళలను వేదిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తుండగా నలుగురు (4) పోకిరిలను పట్టుకొని ఒక కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేయడం జరిగింది. మరల పట్టుబడినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, గుర్తుతెలియని వ్యక్తులు చేసే మెసేజ్ లకు స్పందించవద్దని సూచించారు. కరీంనగర్ షీ టీం ఆఫీస్ మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో కలదు. షీ టీం కి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ ఇంచార్జ్ గా ఉన్నారు. నేరుగా సంప్రదించలేని వారు 87126 70759, లేదా డయల్ 100కు, లేదా షీ టీం QR కోడ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. కాలనీ ఏరియాలలో స్కూల్ ఏరియాలలో మరియు పబ్లిక్ ప్లేస్ లలో ఎవరైనా వేధింపులు గురి చేసినట్లయితే సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# పక్షం రోజుల క్రితం తల్లి మృతి తట్టుకోలేక నేడు తండ్రి మృతి

**సూర్య కోనరావుపేట**

అనారోగ్యంతో తల్లి.... తట్టుకోలేక పెరాలసిస్ తో బాధపడుతూ నేడు తండ్రి పక్షం రోజుల్లోనే తల్లితండ్రులిద్దరూ మృతి చెందడంతో ఆ దంపతుల చిన్న కూతురు అనాధగా మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన నేరెళ్ల దేవయ్య (65) గత కొన్నేళ్లుగా పెరాలసిస్ బాధపడుతూ భార్య మృతిని తట్టుకోలేక గురువారం మృతి చెందాడు. ఆయన భార్య నేరెళ్ళకనుకవ్వ (54) డిసెంబర్ 18నఅనారోగ్యంతో మృతి చెందింది. ఈ దంపతులకు గంగ, జమున ఇద్దరూ కూతుళ్ళు కాగా పెద్ద కూతురు వివాహం అయ్యింది.చిన్న కూతురు జమున తల్లితండ్రుల మృతితో ఒంటరిదయ్యింది. నిరుపేద కుటుంబానికి చెందిన భార్య, భర్తలిద్దరూ మృతి చెందగా బంధువులు చందాలతో అంత్యక్రియలు నిర్వహించారు. వారి అనారోగ్యాల బారిన పడగా ఇల్లు అమ్మి చికిత్సలు చేయించుకున్నారు. తల్లి మృతిని తట్టుకోలేక తల్లడిల్లుతున్న ఇద్దరు కూతుళ్ళు తండ్రి మృతిచెందగా మృతదేహంపై పడి రోదిస్తున్న తీరు చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. బంధువులు చందాలు వేసుకుని దేవయ్య అంత్యక్రియలు పూర్తి చేశారు.చిన్న కూతురే అన్నీ తానై తండ్రి చితికి నిప్పు పెట్టింది. దాతలు ఎవరైనా ఉంటే ఆదుకోవాలని,ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్యాక్స్ డైరెక్టర్ పోట్లపల్లి సత్యనారాయణ రావు ,గ్రామస్తులు కోరుతున్నారు.

# అంధులను ఆదర్శంగా తీసుకొని అద్భుతమైన విజయాలను సాధించవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, అంధత్వం కొంత లోటు కల్పించినా, జ్ఞాన నేత్ర రూపంలో అంధులు ప్రపంచాన్ని చూడగలిగే శక్తితో అర్థవంతమైన జీవితాన్ని గడుపుతారని పేర్కొన్నారు. అంధత్వం అనే వైకల్యం కారణంగా ఎవరు నిరుత్సాహ పడకూడదని, కేవలం 48 సంవత్సరాల జీవన గమనంలో అంధుల కొరకు లూయిస్ బ్రెయిలీ లిపిని సృష్టించారని దీని ఆధారంగానే రాయడం, చదవడం తో పాటు బ్రెయిలీ లిపి తో కంప్యూటర్ లపై కూడా పనులు చేసుకోగలమని అన్నారు. వైకల్యంతో సంబంధం లేకుండా ప్రతి మనిషిలో ఏదో ఒక నైపుణ్యం దాగుంటుందని, దానిని గుర్తించి సరిగా వినియోగించుకుంటూ కష్టపడి అద్భుతమైన విజయాలు సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి, పాఠశాలలో లఘు నాటికలు ప్రదర్శించి, పాటలు పాడిన విద్యార్థులను ఆప్యాయంగా పలకరించడంతో పాటు, క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు ప్రధానం చేయడంతో పాటు విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు కీబోర్డు ప్లే ఉచిత శిక్షణ ఇస్తున్న రాజ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సరస్వతి, అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవ రెడ్డి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ ప్రెసిడెంట్ సురేష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, చైర్మన్ సింగరాజు, సూపరింటెండ్ శ్రీనివాస్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖీ నిర్వాహకురాలు రజిని, మహిళా హబ్ కోఆర్డినేటర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో దారుణం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో ప్రేమోన్మాది కత్తితో దాడి చేసిన ఘటన కలకలం సృష్టించింది. కొత్తపల్లి మండల కేంద్రములో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆడపు కావ్య శ్రీ అనే యువతిని ప్రేమిస్తున్నానంటూ సాయి అనే యువకుడు కొన్ని సంవత్సరాలుగా వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ క్రమంలో యువకుడు గురువారం రాత్రి కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో బాధితురాలి తలకు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొత్తపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**- 10వాహనాలు స్వాధీనం**

**సూర్య జగిత్యాల టౌన్**



గత కొన్ని రోజులుగా జగిత్యాల పరిసర ప్రాంతాల్లో మోటార్ బైకులు చోరీకి పాల్పడుతున్న తారకరామా నగర్ కు చెందిన బాణాల చిరంజీవి ను జగిత్యాల పట్టణ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. డి ఎస్ పి వెంకట స్వామి పట్టణ పోలీస్ స్టేషన్ లో వివరాలు వెల్లడించారు. ఇతని వద్ద 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు. 10 వాహనాల్లో ఒకటి గొల్లపల్లికి చెందినదని, మిగతావి జగిత్యాలకు చెందినవని డి ఎస్పీ వివరించారు. బైక్ ల దొంగను చాకచక్యంగా పట్టుకున్న పోలీసు బృందాన్ని, టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ ను డిఎస్పి అభినందించారు.

# బిఆర్ఎస్ దుకాణం బంద్ అయింది..!?

## - ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టిన బుద్ధి రాలేదు
## - బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని, ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన ఆ పార్టీ నేతల తీరు మారడం లేదని, మేయర్ సునీల్ రావు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు. గురువారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బి ఆర్ఎస్ లు ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ ను ఎదుర్కోవడానికి పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. మేయర్ సునీల్ రావు అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్నారని, ఎంపీ బండి సంజయ్ చేసిన అభివృద్ధి గురించి తెలుసుకొని మాట్లాడితే మంచిదనన్నారు. . తొమ్మిది వేల కోట్ల నిధులతో పార్లమెంటు సమగ్ర అభివృద్ధి కోసం ఎంపీ బండి సంజయ్ కుమార్ కృషి చేశారని , వాటి వివరాలు కావాలంటే సునీల్ రావుకు అందిస్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ ను నేరుగా ఎదుర్కోలేక బిఆర్ఎస్ కరీంనగర్లో ఓవర్గ ఓటర్లతో అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ప్రజలు బండి సంజయ్ కుమార్ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని, అందుకే జరిగిన అసెంబ్లీఎన్నికల్లో 89 వేల పైచిలుకు ఓట్లు వేశారన్నారు. పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిజెపికి స్పష్టమైన ఓటర్లు ఉన్నారని, ప్రజలంతా మోడీ ప్రభుత్వంపై విశ్వాసంతో ఉన్నారని, కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా మరోసారి బండి సంజయ్ కుమార్ ను గెలిపించాలనే కృత నిశ్చయంతో ఉన్నారనన్నారు. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ లు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై మరోసారి కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



సునీల్ రావు ముందు తన పైన వస్తున్న అవినీతిఆరోపణలకు సమాధానం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతర్గతకొమ్ములాటలతోబిఆర్ఎస్ పార్టీలోని సొంత పార్టీ నేతలే సునీల్ రావు పై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. సునీల్ రావు ముందు తన ఇల్లు చక్కదిద్దుకొని బిజెపి గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలే పనిగా పెట్టుకున్నారని, బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి చేయడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ పనితీరుపై , అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన ఉందని, వాస్తవాలు ఏంటో ప్రజలందరూ అర్థం చేసుకునే పరిస్థితిలో ఉన్నారని , మేయర్ సునీల్ రావు అనవసరంగా నోరు జారితే అవాస్తవాలను మాట్లాడితే ప్రజల్లో మరింత చులకన అవుతారని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

### సాయి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ రామ స్తోత్రం

**సూర్య, చొప్పదండి**



అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు వారి ఆద్వర్యంలో అయోధ్య రామమందిరం నిర్మితమై జనవరి 22వ తేదినా ప్రాణప్రతిష్ఠ కు సిద్దమైన నేపథ్యంలో విజయ సంకల్పం దిగ్విజయంగా సాగాలని చొప్పదండి పట్టణములోని సాయి మహిళా సేవా సమితి బృందం శ్రీ రామ స్తోత్రం, హనుమాన్ చాలీసా నిర్వహించారు. బృందం ప్రధాన సభ్యులు దండె లావణ్య, కటకం రమాదేవి , దూస లావణ్య, ఇంటింటికి శ్రీరామస్తోత్రం, హనుమాన్ చాలీసా, పారాయణములు చేయుటకు శ్రీకారం చుట్టారు. ఇందులో బాగంగా జనవరి 2వ,తేది నుండి 22 తేది ప్రాణప్రతిష్ట రోజు వరకు ప్రతి ఇంట్లో శ్రీరామస్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణములు చేస్తున్నారు. ప్రాణప్రతిష్ఠ చివరి రోజున పూజలు చేస్తూ సాయిబాబా మందిరంలో ఎల్ ఈ డి స్క్రీన్ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంకు మంచి స్పందన రావడంతో భక్తులు వారి ఇంటికి తీసుకెల్లి మరి పారాయణములు చేపిస్తున్నారు.ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం చేస్తున్నా సేవా సమితి బృందానికి ఆ శ్రీరాముడు రక్షా అని, ఆ దేవుడే వీరికి మంచి అవకాశం కల్పించాడని ఆ చల్లిని దేవుని ఆశీర్వాదలతో ఈ కార్యమ్రం చేస్తున్నందుకు సేవా సమితి ని ప్రశంసించారు.ఈ కార్యక్రమాన్ని దండె లింగన్న, దూస రాము, డోలిరాజయ్య,యేలిగేటి సుధాకర్,కొల్లూరి ఆనందం, కటకం మల్లికార్జున్,సాయిబాబా ఆలయ కమిటి అభినందించారు.

### 9వ డివిజన్లో గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ 9వ డివిజన్లో అయోధ్య రామయ్య అక్షింతలు గడపగడపకు పంపిణీ చేశారు. శ్రీరామ జన్మభూమి తిర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు , స్థానిక దేవాలయాల కమిటీల ప్రతినిధులు, బిజెపి నాయకులు, యూత్ సభ్యులు, డివిజన్ ప్రజల ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య అక్షింతల తో ఘనంగా శోభయాత్ర నిర్వహించారు. జైశ్రీరామ్ నామస్మరణతో , మంగళ వాయిద్యాలతో ప్రతి ఇంటింటి వెళ్లి అక్షింతలు అందించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల హిందువుల కల అయోధ్య రామయ్య మందిరము ఈనెల22న ప్రారంభం అవడం శుభ పరిణామం అన్నారు. దేశంలోని ప్రతి ఒక్క హిందువు ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావడం అదృష్టం అన్నారు. నేడు అయోధ్య రామయ్య అక్షంతలు ప్రతి ఇంటికి పంపిణీచేసి ప్రజలందరికీ మంచి జరగాలనే ఉద్దేశంతో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ పనిచేయడం గొప్ప విషయం అన్నారు. ఇట్టి కార్యక్రమంలోమాసం గణేష్ ,రాజేందర్ నాయక్ ,కిరణ్ ,దిలీప్, కమలాకర్ సుధాకర్ ,సదానందం ,వరాల మైసమ్మ బజన బృందం తదితరులు పాల్గొన్నారు.

### సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు తీసుకోవాలి
### - డివైఎఫ్ఐ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, స్టాఫ్ నర్స్, నర్సులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి అన్నారు. గురువారం హుజురాబాద్ ఆసుపత్రి ఆర్ఎంఓ సుధాకర్ రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు సమయపాలన పాటించకపోవడం వల్ల ఆసుపత్రులకు వచ్చే రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని, సమయపాలన పాటించని వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది ఎవరైతే విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొని ఆసుపత్రులకు వచ్చే రోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఆసుపత్రిలో వైద్యులకు, ఆసుపత్రి సిబ్బందులకు విధులు నిర్వహించే సమయంలో సమన్వయం పాటించాలని ఆయన అన్నారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయం కల్పించాలని ఆయన అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వైద్యులపై చర్యలు తీసుకోకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో ఆసుపత్రి ముందు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికి శ్రీరాముడి అక్షింతల పంపిణీ

**సూర్య,హుజురాబాద్**

అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను హుజురాబాద్ లోని శ్రీ రామాలయంలో భద్రపరిచి పూజలు చేసిన అక్షింతలను గురువారం హుజురాబాద్ పట్టణంలోని సిద్ధార్థ నగర్ కాలనీలో ఇంటింటికి పంపిణీ కార్యక్రమం జరిగింది. మొదట కాలనీలోని లక్ష్మీ గణపతి దేవాలయంలో వేద పండితులు పందిళ్ళ భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి కాలనీలో ఇంటింటికి అక్షింతలను కాలనీవాసుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాసాడి ముత్యం రావు, సిద్ధార్థ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ సాగి వీరభద్రరావు, కమిటీ సభ్యులు బత్తుల మనోజు, తూముల వెంకట్ రెడ్డి, కాసర్ల శ్రీహరి, అంబరీష్, రావుల తిరుపతి రెడ్డి, లింగబత్తిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు. రామాలయ ప్రారంభోత్సవ కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేయడం జరిగింది.



### నూతన ఎస్ఐ వంశీ కృష్ణ కి సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలానికి నూతన ఎస్ఐ గా వంశీకృష్ణ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. కాగా గురువారం ఎమ్మార్పీఎస్, బీసీ సంఘం నాయకులు ఎస్ఐ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పర్లపల్లి తిరుపతి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు ప్రశాంత్ పటేల్, మాజీ ఎంపిటిసి తాండ్ర శంకర్, పులి ప్రకాష్, అజయ్, శ్యామ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్ బాబు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో మూగల బుచ్చిరెడ్డి తో పాటు హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్ లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల కొండల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, జైపాల్ రెడ్డి, మ్యాక వీరయ్య, గట్టయ్య, మోహన్ రెడ్డి, జడల శ్రీకాంత్, మారం పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

### ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

**సూర్య, వీణవంక**



ఎయిడ్స్ నియంత్రణ, హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమం వీణవంక మండల కేంద్రంలో గురువారం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్, కరీంనగర్ డిఎంహెచ్ఓ సురేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు నటరాజ్ కల్చరల్ మీడియా కళాజాత బృందం ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఆటపాటలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెఎజెఎస్ ం సిఎస్సి బి. నిహారిక, ఎల్.డబ్ల్యూ. ఎస్ కె. అనురాధ, కళాకారులు బి. సందీప్ రావు, గోనెల సమ్మన్న, నాగరాజ్, మమత, లక్ష్మీరాజం, మధు, గంధం నిశాంత్, అనిల్ పాల్గొన్నారు.

### నూతన ఎస్ఐ ని సన్మానించిన నాయకులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి నూతన ఎస్ఐగా వంశీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. కాగా గురువారం ఎంపీటీసీ జీడీ దేవేందర్, కలువల సదాశివరెడ్డి, తాళ్లపెల్లి సురేష్ కుమార్ లు ఎస్ఐని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు.

### ప్రూటోహెలీలిక్ అంకుర సంస్థకి అల్ఫోర్స్ విద్యార్థినుల ఎంపిక,

**సూర్య,కరీంనగర్ రూరల్**



హైదరాబాద్ కు చెందిన క్రెడ్ఫుడ్స్ ప్రై.లి.కి చెందిన అంకుర సంస్థ ప్రూటోహెలిక్లో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పి.జి. కళాశాలకు చెందిన బియాస్సీ (ఫుడ్సైన్స్) తృతీయ సంవత్సరం విద్యార్థినులు కుమారి. పి.అక్షయ. ఇతనుజ, బి. అఖిల ఉద్యోగం సాధించారని కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి తెలిపారు, కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమమున విద్యార్థులను కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న ఉద్యోగ నియామక పత్రాలను విద్యార్థులు అందుకునట్లు తెలిపారు. ఫుడ్సైన్స్ రంగంలో విస్తరిస్తున్న అవకాశాన్ని తృతీయ సంవత్సరం నుండే తమ కళాశాల విద్యార్థినులు ఇంటర్న్షిప్తో పాటుగా అవే కంపెనీలలో ఉద్యోగల్ని సాధిస్తునట్లుగా దానికి సంబంధించిన శిక్షణ నైపుణ్యాలను ప్రత్యేక శిక్షణల ద్వారా నిర్వహించడం వలన ఉద్యోగాలకు ఎంపికవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్, టి.పి.ఓ. డా.బి. విజయలక్ష్మి జి.చంద్రశేఖరెడ్డి అధ్యాపకబృందం పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే హవా

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పంచాయితీ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ దే హవ కొనసాగుతుందని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని వి.ఆర్.మ్ గార్డెన్ లో జరిగిన బిఆర్ఎస్ కృతజ్ఞత సభకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు మరియు మున్సిపల్ చైర్మన్ లు,టిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొని, బిఆర్ఎస్ నాయకులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ మీ అందరి కృషితోనే గెలుపొందనాని, నా గెలుపుకు కృషి చేసిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అలాగే నియోజకవర్గ ప్రజలకు



ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తాను అని హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలనూ ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం లేదు అని ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరింత కృషి చేసి స్థానిక సర్పంచ్, ఎంపిటిసి మరియు పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ హావాని చూపించాలని నాయకులను కోరారు. మీ అందరికీ అండగా నేను ఉన్నాను అని హామీ ఇచ్చారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ నా తనయుడు కల్వకుంట్ల సంజయ్ కి మద్దతు ఇచ్చి గెలుపు సహకరించిన కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు మరియు నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రభుత్వము లేదని ఎవరూ అదేర్యపడవద్దని, ఈ ప్రభుత్వం ఎక్కువా రోజులు ఉండదనీ,రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపు కొనసాగించాలని కార్యకర్తల్లో ధైర్యం నింపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడిగిన విధంగా వంద రోజులు వారికి టైం ఇచ్చి చూద్దామని, తర్వాత హామీలను నెరవేర్చుకుంటే, దానిపై మనం పోరాటం చేయవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణావెని సుజాత సత్యనారాయణ, అన్నం లావన్య-అనిల్ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఏపి సీఎంను కలిసిన జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్

**సూర్య జగిత్యాల**



బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ని పరామర్శిం చేందుకు గురువారం హైదరాబాద్ కు వచ్చిన ఏపీ సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు జెడ్పీటీసీ సభ్యులతో కలిసి జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత-సురేష్ పుష్ప గుచ్చ0 అందజేసి స్వాగతం పలికారు. సీఎం జగన్ బి ఆర్ ఎస్ నాయకులను ఆప్యాయంగా పలకరి ంచారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే
### - ఆర్డీవో నర్సింహ మూర్తి.

**సూర్య జగిత్యాల టౌన్**



వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని జగిత్యాల ఆర్డీవో కే.నర్సింహ మూర్తి అన్నారు.గురువారం ఆర్డీవో కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ల్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో కే.నర్సింహ మూర్తికి పుష్పగుచ్ఛం లు అందించి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్ష విధించే వీలుందన్నారు. గతంలో టీ రెవెన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడుగా సేవలు అందించిన సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం మేరకు తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ పరిష్కారం కోసం కృషి చేయడం పట్ల అభినందించారు. .అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ ప్రజా ఆర్డీవో గా కొద్ది కాలానికే నర్సింహ మూర్తి పేరు తెచ్చికున్నారని,వయోధికుల కేసుల పరిష్కారం లో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు గతంలో డివిజన్ లో పరిష్కారం అయిన కేసులను వివరించారు. తమ రాష్ట్ర అసోసియేషన్ ప్రభుత్వం గుర్తింపు పొందిందని,ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు అభ్యర్థన మేరకు కొత్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించే0దుకు ఆదేశాలు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ,ఎం.డి.యాకూబ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సతీష్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్, ఎం.డి.ఎక్బాల్,సయ్యద్,మండలాల ,గ్రామాల సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడా సామాగ్రి వితరణ చేసిన స్టాఫ్ నర్సు

**సూర్య,రాయికల్**



జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్న సుభాషిణి రాయికల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 8 వేల విలువ గల క్రీడా సామాగ్రిని గురువారం అందజేశారు. రాష్ట్ర,జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొంటున్నా విద్యార్థులను ఆమె అభినందించారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి,శారీరక ధృఢత్వం మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి క్రీడా సామాగ్రిని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. క్రీడా సామాగ్రిని అందజేసిన స్టాఫ్ నర్స్ సుభాషిని ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్, మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ, జ్యోతి, వనజ, నాగరాజు, శ్రావణ్ కుమార్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావుపేటలో ప్రజా పాలన కు భారీ స్పందన

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని అప్పారావుపేట గ్రామం లో గురువారం రోజు ప్రజా పాలన కార్యక్రమం అదికారులు నిర్వహించారు. గ్రామం లోని ప్రజలు పెద్ద ఎత్తున ప్రజా పాలన కార్యక్రమం లో ధరకాస్తు చేసుకున్నారు. ఈ సంధర్భంగా ధరకాస్తు చేసుకునే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యూ లైన్ లు, ప్రత్యేక కౌంటర్లు, ఏర్పాటు చేశారు. వృద్దులకు వికలాంగులకు ఇబ్బంది లేకుండా టె%శీ%ట్, కుర్చీలు, త్రాగు నీరు ను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు కావాల్సిన మందులను మండల వైద్య అధికారి పరమేశ్వరీ అధ్వర్యంలో వైద్య సేవలను అందించారు. ఈ సంధర్భంగా అదికారులు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన కార్యక్రమం ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్, తహశీల్దార్ రవికాంత్, ఎంపివో ప్రవీణ్, గ్రామ సర్పంచ్ మల్లేశం,ఆర్ఐ రవీందర్, మండల వైద్య అధికారి పరమేశ్వరీ,రాజశేఖర్, గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రవంతి, అంగన్ వాడి సిబ్బంది, గ్రామ పంచాయితీ సబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తులు స్వీకరణ

**సూర్య ఎండపల్లి**



మండలం లోని ఉండే డా గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో సర్పంచ్ సుదగొని లావణ్య, శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు పూర్తి సమాచారం తీసుకొని దానికి తగిన విధంగా దరఖాస్తును పూరించాలని,దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ అధికారులు ప్రజలకు సహకరించాలని అన్నారు. ప్రభుత్వపథకాలుఅందరికీ ఖచ్చితంగా అందేలా చేస్తామనిఅన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు మొత్తం 518, ఇందులో అభయాసం 260 రేషన్ కార్డ్ దరఖాస్తులు 258 వచ్చాయి ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్, ఎంపీడీవో గంగాల లలిత, స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్, పల్లెర్ల దేవదాస్, అజ్మీర నందులాల్, ఉండేడా పంచాయతీ కార్యదర్శి కోడిపుంజుల రమేష్, పవన్ కుమార్, వైద్యాధికారులు ఎం ఎల్ హెచ్ పి, జి మౌనిక , ఏన్ఎం, లక్ష్మి, బి ఎల్ ఓ సరోజన, శ్రీను, పాల్గొన్నారు.

## ఉండడ గ్రామానికి చేరిన అయోధ్య రాముని అక్షింతలు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని ఉండేడ గ్రామంలో సర్పంచ్ సుధ గోని లావణ్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి దేవాలయ లో అయోధ్య రామునీ అక్షతలు బుధవారం సాయంత్రం7 గంటలకు వేదమంత్రాలతో ప్రశాంత్ శాస్త్రి పూజా కార్యక్రమం నిర్వహించి దేవాలయ ప్రాంగణం నుండి అయోధ్య రాముడికి జైశ్రీరామ్ జైశ్రీరామ్ అనే నినాదాలతో గ్రామంలోని వాడవాడ ఊరేగింపు . చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములవారి కళ్యాణ కమిటీ చైర్మన్ సిరపురపు సంతోష్. కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో పథకాలు సాధించిన మానస స్కూల్ విద్యార్థులు
### - అభినందించిన డి ఈ వో

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణం లోని మానస స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ కి చెందిన విద్యార్థులు డిసెంబర్ 28 నుండి 31 వరకు కేరళ రాష్ట్రంలోని కోజికొడ్ లో జరిగిన 8 వ జాతీయ స్థాయి జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ పోటీల్లో మేన్స్ యూత్ టీం తరుపున 9వ తరగతికి చెందినా అంకం రిషి, ఎస్. యశ్వంత్ ,ఎ.ప్రణీత్ లు పాల్గొని 3 రజత పతకాలూ సాధించారు. 8 వ తరగతి విద్యార్థులు ఇందూరి రిషిక్, బి. శ్రీనివాస్ , 9వ తరగతి విద్యార్తులు టాకూర్ అభినందన్, ఎస్.కుశల్ సింహ లు తెలంగాణ సబ్ జూనియర్ టీం తరుపున పాల్గొని 4 కాంస్య పథకాలూ సాదించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి గురువారం విద్యార్థులకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రజిత రావు, డైరెక్టర్లు శ్రీధర్ రావు, బియ్యాల హరి చరణ్ రావు,మౌనిక రావు, పిఈటీ శివ సాయి, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలను ప్రతి కుటుంబం వినియోగించుకోవాలి

**సూర్య, మెట్ పల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రజా పాలనలో అన్నారు. పట్టణంలోని 19, 21, 22, 24 వార్డులలో గురువారము జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ ఇంచర్జ్ జువ్వాడి నరసింహారావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి లబ్ధిదారులకు అవగాహన చేశారు.అనంతరం గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప అభివృద్ధి ఏమి చేసింది లేదని అన్నారు. ప్రజలకు అప్పులు ఇచ్చి వారి కల్వకుంట్ల కుటుంబాలను అభివృద్ధి చేసుకున్నారు అని మండిపడ్డారు. కానీ ఇప్పుడు వచ్చింది పేదల కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని, ఇప్పుడు జరిగేది పేదల కోసం పనిచేసిన ఇందిరమ్మ పాలన అని, కచ్చితంగా పేదలకు లబ్ధి చేకూరుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, ఎండి షాకీర్, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, దుర్గంశేఖర్, మారుతి, జెట్టి లక్ష్మణ్,ఆడెపు రమణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాబితాపూర్ ఇంచార్జి సర్పంచ్ గా లక్ష్మా రెడ్డి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ ఇంచార్జి సర్పంచ్ గా ఉప సర్పంచ్ కుంట లక్ష్మా రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఎం పి వో రవి బాబు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేపించి బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రంజిత్, వార్డు సభ్యులు మారిశెట్టి లక్ష్మణ్, మారిశెట్టి సతీష్, చిత్తారీ గంగాధర్ అగొలపు రాజు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి ఉత్తమ మహిళా ఉద్యోగులు వీరే

## - ఉత్తమ మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 193వ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించిన కాళేశ్వరం జోనల్ స్థాయి ఉత్తమ మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రం, పూల మాలలు, మెడల్ తో ఘనంగా సన్మానించి, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పుస్తకాన్ని నిర్వాహకులు అందజేశారు. 'ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ' ఆధ్వర్యంలో కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న 26 మంది మహిళా ఉద్యోగులను ఉత్తమ మహిళా ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ బాధ్యులు ఎల్. శంకరయ్య తెలిపారు. వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించామన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలో పనిచేస్తూ కాళేశ్వరం జోనల్



స్థాయిలో ఉత్తమ మహిళా ఉద్యోగులుగా ఎంపిక కాబడిన వారు ఏ ఈ ఎన్. ప్రవళిక , ఏ ఎస్ ఐ మాదాసు నీలిమ, హెడ్ కానిస్టేబుల్ ఆకెనపల్లి మమత, కానిస్టేబుల్ మైస రజని, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అయిత శ్రీదేవి, సిఆర్టి అల్లెంకి సంధ్యారాణి, స్కూల్ అసిస్టెంట్లు కోరండ్ల శ్రీదేవి, రొంటాల శ్రీలత, ఎస్జిటిలు మంతెన శైలజ, బోనాల సునీత, ఎడ్ల విజయలక్ష్మి, మారపల్లి జ్యోతి, రొంటాల అనిత, కొట్టె పల్లవి, కలవేన చంద్రకళ సిఆర్పి, ఏఎన్ఎం లు జూపాక సునీత, లంక సరిత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎన్. సావిత్రి, మేరుగు స్వాత, అంగన్వాడి టీచర్లు ఎల్. సుమలత, ఎం.డి. హజీర, టి. సుమలత, సుద్దాల శ్రావణి, ఒడ్నాల రాజమణి, కలవేని స్వరూప, బండారి స్వరూప, రేకుల జ్యోతి లు ఉన్నారు.కాల్వశ్రీరాంపూర్ మండలం నుంచి కాళేశ్వరం జోనల్ స్థాయి ఉత్తమ మహిళా ఉద్యోగులుగా ఎంపికై సన్మానం పొందిన మహిళా ఉద్యోగినులను ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య, ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్, ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మహిళా ఉద్యోగినుల సేవలను కొనియాడారు.




## గంజాయి నిల్వ, సరఫరా, అమ్మకాల పై ప్రత్యేక నిఘా

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు గంజాయి నిల్వ, సరఫరా, అమ్మకాల పై ప్రత్యేక నిఘా పెట్టారు. ఇందులో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ విస్తృతంగా గంజాయి సరఫరా, నిల్వ, అమ్మకాలు జరిపే వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపడుతున్నారు. అంతే కాకుండా గంజాయి రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోకి రాకుండా చేస్తే చాలా వరకు కట్టడి చేసినట్లే అవుతుందని భావించి.. ఆ దిశగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇప్పటి వరకు గంజాయి స్మగ్లింగ్, రవాణా చేస్తూ పట్టుబడి జైలు నుంచి వచ్చినవారు ఇప్పుడేం చేస్తున్నారు అనే విషయాలపై ప్రత్యేక దృష్టి సాధించి ముందస్తు చర్యల్లో భాగంగా వారిని బైండొవర్ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకుని కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు, గంజాయి సేవించడం వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ పోలీసులు అవగాహన నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో గురువారం పట్టణంలోని విఠల్ నగర్, తిలక్ నగర్ ప్రాంతాలకు చెందిన ఇద్దరు నిందితుల నుండి చిన్న ప్యాకెట్ లలో నింపి ఉన్న 80 గ్రాముల డ్రై గంజాయి ని పట్టుకొని వారిని తదుపరి విచారణ నిమిత్తం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.

## ప్రజా పాలన దరఖాస్తులను విక్రయిస్తే కఠిన చర్యలు

### - తాహశీల్దార్ రాజేశ్వరి

**సూర్య ముత్తారం**



ప్రజా పాలన కు సంబంధించిన దరఖాస్తులను జిరాక్స్ సెంటర్ యజమానులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తాహశీల్దార్ రాజేశ్వరి హెచ్చరించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కొందరు జిరాక్స్ సెంటర్ యజమానులు ప్రజాపాలన దరఖాస్తులను జిరాక్స్ కాపీలు చేసి విక్రయిస్తున్నారని పలు పత్రికల్లో వార్తలు రావడంతో తాహశీల్దార్ స్పందించారు. ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫారాలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల వద్ద, ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తు ఫారం కావలసినవారు వారి వద్దకు వెళ్లి తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాని కంటే రెండు రోజుల ముందుగానే పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా జిరాక్స్ సెంటర్ యజమానులు ప్రజా పాలన దరఖాస్తులను విక్రయించటం మానుకోవాలని, లేనిచో చర్యలు తప్పవని తహశీల్దార్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల వద్దకే ప్రజా పాలన వచ్చింది

### - మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగినేని జగన్ మోహన్ రావు

**సూర్య ముత్తారం 02**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజల వద్దకే పాలన, అభయ హస్తం, ఆరు గ్యారెంటీల అమలుకై చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం ముత్తారం మండల కేంద్రంలోనీ ప్రభుత్వ పాఠశాల, ఆవరణంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగినేని జగన్మోహన్ రావు ప్రజా పాలన కోసం దరఖాస్తులు చేసుకునేందుకు వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ మేరకు గ్రామాల్లోని ఆరు గ్యారంటీలు, అభయ హస్తం లాంటి పథకాలకు అర్హులైన ప్రతి పౌరులు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందాలని జగన్ మోహన్ రావు అన్నారు. కాగా ఈ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని దరఖాస్తులను అందజేశారు. జగన్మోహన్ రావు మాట్లాడుతూ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనేదే ఈ ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, తాహశీల్దార్ బీ రాజేశ్వరి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ వేణుమాధవ్, బొల్నేని బుచ్చం రావు, కోల విజయ్ గౌడ్, గాదం శ్రీనివాస్, మాధవేన చంద్రమౌళి, గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్, సిబ్బంది అధికారులు ప్రజలు పాల్గొన్నారు.




## సెంటినరీ కాలనీకి రెండు రోజులు త్రాగునీరు బంద్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీకి రెండు రోజులు త్రాగునీరు బంద్ అవుతుందని గురువారం ఆర్జీ-3 డివిజన్ అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్జీ-1సీ.హెచ్.పీ వద్ద పైపు లైన్ పగిలిపోయిందని ఆయన తెలిపారు. దీంతో నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లింది. కాలనీ వాసులు రెండు రోజులు పొదుపుగా నీటిని వాడుకోవాలని ఆయన కోరారు.

## శ్రీను బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపిన తూల మనోహర్ రావు

**సూర్య ముత్తారం**



మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబును ముత్తారం మండల కేంద్రంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి మాజీ సర్పంచ్ తుల మనోహర్ రావు ముత్తారం కేంద్రంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను బాబు అసెంబ్లీ ఎన్నికల్లో ఎంతో కష్టపడి పనిచేసిన మనోహర్ రావును సన్మానించారు. ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందేలా అందరూ కృషి చేయాలని శ్రీను బాబు సూచించారు.

## స్వీయ నియంత్రణ చర్యలు పాటించండి

### -హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ

**సూర్య సెంటినరీ కాలనీ**



దేశం లో మళ్ళీ కరోనా కేసులు పెరుగుతున్నాయి కాబట్టి అందరు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ అన్నారు. గురువారము అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో కోవిడ్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ దేశంలో మళ్ళీ కరోనా కేసులు పెరుతున్నాయి, కాబట్టి అందరుకూడా స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, చేతులను శుభ్రముగా కడుకోవడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, మాస్కు లు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఎం కే. జనార్దన్, సీనియర్ పర్సనల్ అధికారి ఎల్.రవిచంద్ర లతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈనెల 5న లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈ నెల 5న శుక్రవారం లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ 215 జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 5న శుక్రవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా గల సఖి వన్ స్టాప్ సెంటర్ నందు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో దివ్యాంగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల, సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వినతి.

### - సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్గూరి మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంపొందించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) యూనియన్ ప్రధాన కార్యదర్శి బల్గూరి మధు గురువారం సింగరేణి సీ అండ్ ఎండి ఎన్. బలరాం కి వినతిపత్రం అందజేశారు. హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సింగరేణి నూతన చైర్మన్ మేనేజర్ డైరెకర్ ఎన్. బలరాం నాయక్ ని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ ) ప్రతినిది బృందం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా సి %డ%ఎండి కి సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల మరియు వారు ఏదుర్కొంటున్న సమస్యలను, అలాగే గత సంవత్సరం సెప్టెంబర్ లో చేసిన అగ్రిమెంట్ లోని మిగిలిన అంశాలను అమలు చేయించడంలో చొరవ తీసుకుని కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెమో రాండం ఇవ్వడం జరిగింది. వినతి పత్రంపై స్పందించిన సి %డ% ఎండి కాంట్రాక్ట్ కార్మికులకు త్వరలో 30 లక్షల ఇన్సూరెన్స్ ను అమలు చేస్తామని, ఈఎస్ఐ అమలు కోసం కోసం కృషి జరుగుతుందని తెలిపారు. వేతనాల పెంపుదల ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, కాంట్రాక్టు కార్మి కులకు మంచి భవిష్యత్తు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్, తదితరులు ఉన్నారు.

## హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను పరిశీలించిన నేషనల్ టీం సభ్యులు

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కల్వచర్ల హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను (నేషనల్ క్వాలిటీ అసురన్స్ స్టాండర్డ్ ఎక్స్టర్నల్ అసురెన్స్ ) జాతీయ నాణ్యత (క్వాలిటీ )హామీ ప్రమాణాలు లో భాగంగా నేషనల్ టీం సభ్యులు డాక్టర్ నరేంద్ర సింగోయ, డాక్టర్ సచిన్ కుమార్ సాహూ పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమం లో గౌరవ సర్పంచ్ శ్రీమతి గంట పద్మా వెంకట రమణ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా క్షయ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, జిల్లా ఎన్సిడి ఆఫీసర్ డాక్టర్ మధుకర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భరత్, మరియు డిపిఎంఓ జయకర్, ఏఎన్ఎం స్టాఫ్ నర్స్ ఫార్మసిస్ట్ పాల్గొన్నారు.

# అభయహస్తం ఆరు గ్యారంటీలను అమలు చేయడానికే ప్రజా పాలన

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, వారికిచ్చిన హామీ మేరకు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్టమొదటగా రాష్ట్రంలోని మహిళల కళ్ళల్లో సంతోషాన్ని చూడటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించడంతో పాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల వరకు వాడుకునే అవకాశాన్ని కల్పించిన ఘనత



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మిగిలిన నాలుగు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేయడానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాబోవు రోజుల్లో వాటిని కూడా తొందర్లోనే అమలు చేస్తామన్నారు. గ్రామ ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైనవారు దరఖాస్తులను సమర్పించాలన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందేలా కృషి చేస్తామనీ, దళారులను పైరవీకారులను నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు చిలుక రవీందర్, మున్సిపల్ ఛైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి, సర్పంచ్ లింగంపల్లి లావణ్య, ఎంపిటిసి కట్టేకోల తార లక్ష్మన్, ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఏ పీడీ శ్రీలత, ఎంపిడిఓ స్వరూప, ఎంపీవో రాజగోపాల్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ విజయసారథి,ఆర్ ఐ త్రిపాల్ సింగ్, ఏపీఎం నర్మద, వార్డు సభ్యులు కదారి వీరయ్య, కట్టేకోల పోచమల్లు, గన్ను జైపాల్ రెడ్డి, సాంబయ్యపల్లె సర్పంచ్ రామకృష్ణ, కొండగట్టు దేవస్థాన కమిటీ డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, నాయకులు భక్తు కుమార్, గంగాధర్, సంతోష్ రెడ్డి, చుప్ప శ్రీనివాస్, కట్టేకోల శ్రీనివాస్, గోల్లే సంపత్, జాడి రాజు,లింగంపల్లి శంకర్, లింగంపల్లి దేవదాసు, పెరుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 37 వ వార్డు లో ముందస్తు ప్రజా పాలన దరఖాస్తుల సేకరణ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలో నీ క్రిష్ణ నగర్ 37 వ వార్డు లో ప్రభుత్వ ఆదేశానుసారం 5 వ తారీకు షెడ్యూల్ ఉన్నప్పటికిని వార్డు లో జనాభా ఎక్కువ ఉండడంతో సూచించిన తేదీ కి ముందు రోజు నుంచే 37వ వార్డుకు సంబంధించిన ప్రజాపాలన కొద్ది మంది సిబ్బంది స్వప్న,సౌజన్య ,సతీష్ లు దరఖాస్తు ఫారాలను తీసుకోవడంపై వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రజా పాలన దరఖాస్తు ఫామ్ లో రేషన్ కార్డుకు ప్రత్యేకంగా ఓ స్థలం కేటాయించకపోయినప్పటికిని ఆ ఫామ్ లోనే ఏదైనా కొద్దిపాటి ఖాళీ స్థలంలో రేషన్ కార్డు లేని వారు సూచించుకోవచ్చని, లేదా ఓ తెల్ల కాగితంపై రేషన్ కార్డుకి దరఖాస్తు చేసుకోవచ్చని రాసిన దరఖాస్తు ని ప్రజాపాలన దరఖాస్తుకి జత చేసి సంబంధిత అధికారికి ఇచ్చి రసీదు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో 37 వ కాంగ్రెస్ వార్డ్ ఇంచార్జ్ గుండారపు సాయి, వాసం శంకర్,గాజుల విజయ్,మామిడి శెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# 6 గ్యారంటీలను పగడ్బందీగా అమలు చేస్తాం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

**సూర్య వెల్గటూర్**

6 ఆరోగ్యారంటీలో అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్,ధర్మపురి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,ధరఖాస్తు చేసుకునే వారు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించాలని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాందేని రమా కోటయ్య తహసీల్దార్ ఎం శేఖర్,మండల అభివృద్ధి అధికారి సంజీవరావు, ఉప సర్పంచ్ స్వామి,వార్డు సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, రాజేందర్,గ్రామ ప్రజలు, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -సర్పంచ్ బుడగుంటే రమేష్

**సూర్య వెల్గటూర్**



ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నేరుగా గ్రామంలో అర్హులైన వారందరికీ 6 గ్యారంటీ పథకాలను అందజేయాలని సర్పంచి బోడగుంటి రమేష్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాజక్క పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మాట్లాడారు... దరఖాస్తులు స్వీకరించడంతోపాటు అవసరమైన వారికి కాళీ దరఖాస్తులు పంపిణీ చేయాలని సర్పంచి కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# వ్యవసాయ పంటలకు భీమా కల్పించాలి

**సూర్య, రాయికల్**



రైతులు పండించే వ్యవసాయ పంటలకు భీమా కల్పించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షులు మెక్కొండ రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం అంటేనే పశువులు,పంటలు అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి రైతులకు పంటలపై గానీ,పశువులకు కానీ భీమా సౌకర్యం కల్పించక రైతులు చాలా నష్టపోయారు అని ఆయన అన్నారు.గత ప్రభుత్వం పాడి పంటలకు భీమా కల్పించకుండా కేవలం రైతులకు మాత్రమే భీమా కల్పించిందని,కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పంటలపై,పశువులకు భీమా పాలసీ కల్పించాలని డిమాండ్ చశారు.పశువు చనిపోతే పారేసుడు, వానలు వరదలు వస్తె కన్నీళ్లు పెట్టుడు రైతు వంతు అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు,పంటలకు,పశువులకు భీమా పాలసీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## రైస్ మిల్ కాలుష్యంను నివారించాలని కాలనీ వాసులు ధర్నా

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని ఓ రైస్ మిల్లు నుండి వచ్చే కాలుష్యాన్ని నివారించాలని,అలాగే రైస్ మిల్లును తక్షణమే మూసి వేయాలని డిమాండ్ చేస్తూ మార్కెట్ రోడ్డులో అంబేద్కర్ కాలనీ వాసులు ధర్నా నిర్వహించారు.దాదాపు మూడు గంటల పాటు జరిగిన ధర్నా నిర్వహించారు.రైస్ మిల్లు వల్ల దుమ్ము,దూళితో పాటు,పొగ చిమ్మడంతో కాలనీ వాసులం రోగాల పాలై ఆస్పత్రుల వెంట తిరగాల్సి వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు ఎవరు స్పందించలేదు.చివరకు పోలీస్ అధికారులు ఏ.ఎస్.ఐ దేవేందర్ సిబ్బందితో వచ్చి కాలనీవాసులకు నచ్చజెప్పి,అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఇట్టి ధర్నాలో డి.ఎస్.పి మండల అధ్యక్షులు పాలేపు జీవన్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆత్రం రవీందర్ ,నిగ స్వామి,నిగ గంగారాజం,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### - చింతల హరీష్ రెడ్డి

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు చింతల హరీష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ప్రజాపాలన కార్యక్రమం వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినట్లు గానే అధికారంలోకి వచ్చాక 6 గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు జరిగే ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేస్తామని తెలిపారు.

## ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన ముస్కాన్ టీం సభ్యులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిని గురువారం ముస్కాన్ అసెస్మెంట్ పరిశీలన టీం సభ్యులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా టీం సభ్యులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ ప్రేమాన్న ఆసుపత్రిలో ముస్కాన్ పథకం కోసం ఎంపిక చేయడానికి కావలసిన సదుపాయాలను ఆయన డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ లలితాదేవి, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని అన్ని ప్రాంతాలను తిరిగి పరిశీలించారు. శుక్రవారం సైతం వారు ఆసుపత్రి వైద్యులతో సమావేశం కానున్నారు.

## ఉన్నతి లక్ష్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

### - ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచడం కోసం ఏర్పాటు చేసిన ఉన్నతి లక్ష్య కార్యక్రమాలను ఉపాధ్యాయులు పకడ్బందీగా అమలు చేయాలని వరంగల్ ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం చెల్పూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమంలో భాగంగా విద్యా బోధన జరుగుతున్న తీరును, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణకు సంబంధించిన విషయాలను పరిశీలించారు. వివిధ విషయంశాలకు సంబంధించి పదవ తరగతి విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో ప్రజలందరికీ లబ్ధి...

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సుందరగిరి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జెడ్పిటిసి గీకు రవీందర్,హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఇస్తామని హామీ ఇవ్వడంతో సుందరగిరి గ్రామంలో ప్రజా పాలనలో ఐదు గ్యారంటీల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నాం, గత బిఆర్ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలు పరిపాలించిన నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడిన కొద్ది రోజులలోనే నూతన రేషన్ కార్డులే కాకుండా మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలల్లో ఒకటి మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం నెరవేర్చగా మిగతా 5 గ్యారెంటీలకు అభయాస్తము దరఖాస్తులను స్వీకరించడ%శీ% ఆనందకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రజా పాలన ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత రెడ్డి, తాహాసిల్దార్ ఈ నరేందర్, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మను,సీనియర్ కార్యకర్తలు ఎనగందుల శివకుమార్, ఎనగందుల సురేందర్, పైడిపల్లి అంజయ్య, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని దరఖాస్తులను అధికారులకు అందజేశారు.

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెరిగేలా తొలి మెట్టు కార్యక్రమం అమలు

## - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెరిగేలా తొలిమెట్టు కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో పర్యటించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైమరీ టీచర్స్ కాంప్లెక్స్ మీటింగ్ లో ఉపాధ్యాయులు ప్రదర్శించిన టి.ఎల్.ఎం. ద్వారా విద్యా భోధనను పరిశీలించారు . అనంతరం మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల విద్యా ప్రమాణాలు దృఢంగా నెలకొల్పేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని, ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాధ్యాయుల కృషి వల్లే తొలిమెట్టు సక్సెస్ అవుతుందని, మనమంతా మన ఆత్మ సాక్షిగా,



పట్టుదలతో పనిచేస్తే మన పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయేతరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పంచసూత్రాలైన ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల యొక్క వాస్తవిక సామర్థ్యాల ఆధారంగా బోధన చెయ్యాలని, ఉపాధ్యాయుల హాజరుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి ఉపాధ్యాయుడు టిఎల్ఎం ప్రణాళిక రూపొందించుకొని దాని ఆధారంగా విద్య బోధన చేయాలని కలెక్టర్ సూచించారు. తరగతి గదిలో జరిగే బోధన విధానాన్ని విద్యార్థులు చేసే కృత్యాలనుతల్లిదండ్రులకు వాట్సప్ గ్రూపుల ద్వారా పంపించాలని తెలిపారు. ప్రతి మూడో శనివారం జరిగే పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పిల్లల యొక్క యాక్టివిటీస్ ని తల్లిదండ్రులకు తెలియజేసినప్పుడు పాఠశాలపై నమ్మకం కలుగుతుందని సూచించారు. ప్రస్తుతం విద్యార్థుల విద్యా ప్రమాణాలపై బేస్ లైన్ పరీక్ష నిర్వహించి, వాస్తవిక నివేదికలను సమర్పించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూరినల్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేందర్, పాఠశాల ప్రధానఉపాధ్యాయులు కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం సిఆర్పీలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

#### - ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం విలాసాగర్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్ హాజరయ్యారు. సీఎం సందేశాన్ని ఎంపీడీవో నల్ల రాజెందర్ రెడ్డి ప్రజలకు చదివి వినిపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీపీ చేపట్టి 6 గ్యారంటీ ల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుండి ప్రజా పాలన సదస్సులు నిర్వహించి అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు తెలిపారు. మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఆనివార్య కారణాల వలన ఈ రోజు దరఖాస్తు ఇవ్వలేని వారు ఈ నెల 6 వ లోగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేయవచ్చునని తెలిపారు.ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జులపల్లి స్వప్నాంజలి, ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కోట్టపల్లి సుధాకర్, ఉప సర్పంచ్ బండారి రాములు, వ్యవసాయ అధికారిని ప్రణీత, పంచాయతీ కార్యదర్శి శేకర్,ఆర్డబ్ల్యు ఎస్డి ఈ శ్రీనివాస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

### ధర్మా టీచర్ యూనియన్ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ.

**సూర్య బోయినపల్లి**

సిరిసిల్ల పట్టణంలోని గీత నగర్ ఉన్నత పాఠశాలలో ధర్మ టీచర్ యూనియన్ ఆవిర్భావ సభ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆవిర్భావ సన్నాహ కమిటీ సభ్యులు



సంపతి రమేష్ గారు మాట్లాడుతూ .. విద్యారంగంలో నేడు బీసీ, ఎస్సీ, ఎస్టీ, డి .ఎఫ్. సి వర్గాల ఉపాధ్యాయులే మెజార్టీగా పనిచేస్తున్నారు. వీరితో సమిష్టిగా మహనీయుల ఆలోచన విధానాన్ని ఆచరణలో ముందుకు తీసుకుపోతూ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి ధర్మ టీచర్ యూనియన్ కృషి చేయడానికి తెలంగాణ రాష్ట్రంలో నూతన ఉపాధ్యాయ సంఘం ఏర్పడనుంది. మహనీయులైన జ్యోతిబాపూలే అక్షర ఉద్యమాన్ని ముందుకు నడిపించడమే లక్ష్యంగా ఈ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భవించబోతుంది. సామాజిక రుగ్మతలను పారద్రోలి సత్యాన్వేషనే లక్ష్యంగా ముందుకు నడుస్తుంది. ఈనెల 7వ తేదీ ఆదివారం హైదరాబాద్ నందు రెండు వేల బీసీ, ఎస్సీ, ఎస్టీ, డి.ఎఫ్.సి ఉపాధ్యాయులచే ఆవిర్భావం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్ యూనియన్ సన్నాహ కమిటీ సభ్యులు మల్యాల రామస్వామి, గొర్రె రాజలింగం మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన వన్నెల రమణ రెడ్డి

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం వెంకట్రా వుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాగిటి నారాయణ సతీమణి రాగిటి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ వినోద్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్, రత్నాకర్, దిలీప్ పాల్గొన్నారు.



### నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో రైతు మిత్ర సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దుంపేట నాగరాజు ఉపాధ్యక్షుదుగా కొమ్ము మల్లయ్య ప్రధాన కార్యదర్శి గా మేకల ప్రకాష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘ నాయకులు,యువకులు పాల్గొన్నారు......

### బాధిత కుటుంబానికి చేయూత

**సూర్యకోనరావుపేట**

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిట్టల రమేష్ కుటుంబాన్ని కొలనూర్ కు చెందిన పురం రఘుకిషోర్ రావు,అరవింద్



రావులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు తమ వంతు బాధ్యతగా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఇంకా ఎవరైనా దాతలు స్పందించి బాధిత నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

### శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్**

ముఖ్యమంత్రి ఓఎస్డి గా ఆర్య వైశ్య ముద్దుబిడ్డ వేముల శ్రీనివాస్ నియామకం పట్ల కరీంనగర్ ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షుడు తాటిపల్లి రాజన్న గురువారం హర్షం ప్రకటించారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఉద్యోగం సంపాదించి ఎన్నో ఉన్నత పదవులు పొందడమే కాకుండా ఎన్నో సమాజహిత కార్యక్రమములు చేపట్టారని, ఆయనకు వృత్తి పట్ల నిబద్ధతకు తార్కానమని, రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత పదవులు సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




### వరద కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలి

#### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



రైతులు యేసంగి పంటలు సాగు చేస్తున్న సందర్భంగా పంటలు ఎండిపోకుండా వరద కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులను కోరారు. ఈ మేరకు వరద కాలువ చీఫ్ ఇంజనీర్ తో మాట్లాడారు.చొప్పదండి నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో వరదకాలువ విస్తరించి ఉందని, కాల్వ పై ఆధారపడి వేలాదిమంది రైతులు పంటలు సాగు చేస్తున్నారని, వరద కాలువలో నీరు లేకపోతే రైతులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు.వరద కాలువకు వెంటనే నీటిని విడుదల చేసి రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు.రెండు రోజుల్లో వరద కాలువకు నీటిని విడుదల చేస్తామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు.ఎమ్మెల్యే సూచన మేరకు అధికారులు వరదకాలువకు నీటిని విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో చొప్పదండి నియోజకవర్గం రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ పట్టణంలో విలీన గ్రామమైన నాంపల్లి చెరువు లో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యమైనట్లు పట్టణ సి ఐ కరుణాకర్ తెలిపారు. మృతుని వయసు 45 నుంచి 50 సంవత్సరాల వరకు ఉంటుందని శరీరంపై రెబల్ అని పచ్చ బొట్టు ఉందని పేర్కొన్నారు. అయితే అతని పేరు రాజేష్ గా పోలీసలు గుర్తించారు.మృతుదేహాన్ని ఎవరైనా గుర్తు పడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పట్టణ సి ఐ కరుణాకర్ 8712656413 వేములవాడ ఎస్సై రమేష్ ఫోన్ నెంబర్ 8008316966 సమాచారం అందించాలని కోరారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెదలు

**సూర్య - కథలాపూర్**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపా దాస్ మున్షీ వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం ఢిల్లీ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏ ఐ సి సి అధ్యక్షుడు కార్గే, రాహూల్ గాంధీ అధ్వర్యంలో వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పార్టీని కాంగ్రెస్ పార్టీ లో విలీనం చేసిన ఆనంతరం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జితో భేటీ అయి సూర్య విలేకరి తో ఫోన్ లో మాట్లాడారు . మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు మీరు చేసిన సేవలు అభినందనీయమని , కాంగ్రెస్ పార్టీలో క్రీయశీలక భాద్యతలు తీసుకొని పార్టీని మరింత బలపడేందుకు కృషి చేయాలని చూచించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజాపాలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్

**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొలనూర్, కొమిర గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ గురువారం రోజు దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లతోపాటు ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల 6 వరకు దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు.అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తగు సూచనలు చేశారు. ఆయనతోపాటు ఎమ్మార్వో యాకన్న,గ్రామ సర్పంచ్ సామ మన్నెమ్మ, మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్, ఎంపీటీసీ కారంగల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి వైకల్యం అడ్డు కాదు...

# ప్రతిభతో లక్ష్యాన్ని చేరుకోవాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**
జీవితంలో అభివృద్ధి సాధించాలంటే వైకల్యం అడ్డు కాదని లూయిస్ బ్రెయిలీ జీవితమే నిదర్శనమని, బ్రెయిలీ నిఆదర్శంగా తీసుకోని ఆ దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. గురువారం లూయిస్ బ్రెయిలీ 215 వ జన్మదిన వేడుకను %×ణూజ% సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని కలెక్టర్ మాట్లాడుతూ బ్రెయిలీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని దివ్యాంగులు ఆ దిశగా లక్ష్యాన్ని ఎంచుకొని ముందడుగు వేయాలని అన్నారు. నిరాశ నిస్పృహలకు లోను కాకుండా దివ్యాంగులు సకలాంగుల మాదిరిగానే లక్ష్యాన్ని ఎంచుకొని అకుంటిత దీక్షతో ఆ దిశవైపు పయనించాలని అన్నారు. దివ్యాంగులకు చట్టరిత్యా సంక్రమించవలసిన సౌకర్యాలన్నీ పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల యువతకు పలు రంగాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్న దృష్ట్యా ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైకల్యాన్ని సామర్థ్యంగా మార్చుకొని ఉన్నత స్థానాలను పొందాలని



సూచించారు. జిల్లాలో సదరం క్యాంపులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటూ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. చట్ట ప్రకారం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ప్రతిభ ఆధారంగా లబ్ధిపొందాలని ఆకాంక్షించారు. బ్రెయిలీ లిపి ద్వారా అంధులకు లబ్ధి చేకూరిందని అన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి, బ్రెయిలీ విగ్రహ స్థాపనకు మున్సిపల్ అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని సూచనప్రాయంగా తెలిపారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లాడుతూ జనవరి 4 ను నాణ్యమైన దినంగా పాట రూపంలో వ్యక్తపరచడం అభినందనీయమని అన్నారు. ఆరు చుక్కలతో బ్రెయిలీ లిపిని రూపొందించడం అకుంటిత దీక్ష పరిజ్ఞానంతో తయారు చేయడం జగిగిందని అన్నారు. భవిష్యత్ తరాల వారికీ ఉపయోగపడే వాటిని రూపొందించడానికి నాంది పలకాలని అన్నారు. చిరు ప్రాయంలోనే మహెూన్నత వ్యక్తిగా లూయిస్ బ్రెయిలీ ఎదిగాడని అన్నారు. ఆనాటి ఆయన కష్టంతోనే ఈనాటి బ్రెయిలీ లిపి ఆస్వాదిస్తున్నామని అన్నారు. క్రమ శిక్షణ, పట్టుదల, భవిష్యత్ తరాల వారికీ మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అంధుల సంఘ నాయకులు మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి బ్రెయిలీ మార్గదర్శకులు అయ్యారని, 1809 జనవరి 4 ఆయన జన్మదినాన్ని పుణ్య దినంగా అభివర్ణించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. లూయిస్ జన్మదినాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కేక్ కట్ చేశారు. కార్యక్రమం అనంతరం పలువురు అంధులను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, పలువురు సంఘ నాయకులు, అంధులు, పోషకులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు అభివృధికి ఎల్లవేళలా కృషి చేస్తా

### - ఎంపి బండి సంజయ్

**సూర్య, చొప్పదండి**
చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో 9వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీకి ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు ఘనంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా విశేష పూజలు అందుకొంటున్నటువంటి శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు నన్ను పిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అయ్యప్ప స్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని కోరుతూ, ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొడిగే వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, గురు స్వాములు గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, సింహాచలం హరిక్రిష్ణ, బొడిగే వెంకన్న, ఎన్నం మునిందర్, ఉషికే రాజశేఖర్ రెడ్డి, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, కట్ట సత్యం, బత్తిని ప్రశాంత్, పోతు రాజు, భైరగోని కిట్టు గౌడ్, గుర్రం సమర్ రెడ్డి, కటుకం శశాంక్, కొత్తూరి శంకర్, నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ, జక్కుల శంకర్, చిల్ల శ్రావణ్, మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, చల్ల అనూష్, తాటికొండ కుమార్, మోగిలి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించండి

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య-గోదావరిఖని:**
ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుండి జనవరి 6 తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41, 42వ డివిజన్ లలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కేంద్రాలకు వచే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫరా ఇబ్బందులు



ఏమైనా ఉన్నాయా అని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పని తీరు , వైద్యం కోసం వెళితే ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న స్పందన వివరాలను ప్రజలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో సైతం మౌళిక సదుపాయాలు కల్పించి కార్పొరేట్ వారికి ధీటుగా విద్యను అందించడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు పనిచేసున్నారని, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలకు సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ గ్యారంటీలతో పాటు, ఇతర సమస్యలపై కూడ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డుల దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ ద్వారా స్వీకరించాలను, వచ్చిన దరఖాస్తుల వివరాలను కంప్యూటర్ లో నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్, కార్పొరేటర్ లు బాలరాజ్ కుమార్, విజయ తదితరులు ఉన్నారు.

## లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా తెలంగాణ భవన్ లో నేడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్, మహమూద్ అలీ, మాజీ స్పీకర్లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూధనా చారి, బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ కే.కేశవరావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ మరియు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.



## కేటీఆర్ ను కలిసిన జిల్లా నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్ లో కరీంనగర్ పార్లమెంటరి యువజన విభాగం ముఖ్య ప్రతినిధులతో సమావేశం సందర్భంగా కేటీఆర్ ను జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి స్వామి వివేకానంద చిత్ర పటం అందించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.



ఇందులో పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజు, VRA బలగం బ్రదర్స్ నారాదాసు వసంత్ రావు ,మహ్మద్ అఫ్రోజ్ ఖాన్ వున్నారు.

## బడీడు పిల్లలను పనులకు దూరంగా ఉంచాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
బడికి వెళ్లాల్సిన పిల్లలను కూలీ పనులలో ఉండకూడదని, వారికి తిరిగి బడులకు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆపరేషన్ స్మైల్ పై జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తప్పిపోయిన పిల్లల కొరకు ప్రతి సంవత్సరం జనవరి నెలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా జనవరి 1 నుండి 31 వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్, లేబర్, విద్యాశాఖ, రెవెన్యూ ఇతర శాఖల సమన్వయంతో బృందాలుగా ఏర్పడి 18 సంవత్సరాల లోపు పిల్లలను రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులను పాఠలలో చేర్పించే విధంగా చూడాలని, పిల్లలకు ఏదైనా ఆపద ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ఫోన్ చేస్తే సంబంధించిన అధికారులు వచ్చి సహాయం అందిస్తారని తెలిపారు. 15 నుండి 18 సంవత్సరాల పిల్లలను పనిలో నియమించినట్లయితే రిస్కు చేయాలని, హెూటల్, రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు, గ్రానైట్ క్వారీలు, షాపులు మొదలైనవన్నీ సందర్శించి, నిర్వహకులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఇంత వరకు రక్షించిన పిల్లలందరు పాఠశాలకు వెళున్నారా లేదా చూడాలని తెలిపారు. అనంతరం ఆపరేషన్ స్మైల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సరస్వతి, ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, సిడబ్ల్యుసి చైర్మన్ ధనలక్ష్మి, పరిశ్రమల శాఖ అధికారి నవీన్, లేబర్ కమిషనర్ సామిల్, డిసిపి ఓ శాంత, సి హెచ్ ఎల్ సంపత్, సఖీ అధికారి లక్ష్మీ, ఎస్సై అన్వర్, సిడిపిఓలు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలు పెరగాలి

## - డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లలితా దేవి

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెరగాలని, దానికి సిబ్బంది తగిన కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ లలితాదేవి అన్నారు. గురువారం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ముస్కాన్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసును తనిఖీ చేశారు. ఏరియా ఆసుపత్రి లో బిపి యూనిట్, పిపి యూనిట్, ఐసిటిసి సెంటర్, హెల్ప్ డెస్క్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందికి తగిన సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అందరూ గర్భిణీ స్త్రీలకు సరైన సలహాలు ఇచ్చి వాళ్లకు నాణ్యమైన సేవలు



అందేలా సహకరించాలని కోరారు. ఈనెల నుండి శంకరపట్నం, చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, హుజురాబాద్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్ఎంవోలు డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ నారాయణరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది పంజాల ప్రతాప్, సాజిద్ హుస్సేన్, నేషనల్ హెల్త్ మిషన్ అధికారి తులసి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**-మామిండ్లవాడలో సందర్శన.....**

హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో గల ప్రాథమిక ఉపకేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లలితాదేవి సందర్శించారు. నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరైన సందర్భంగా స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉజ్మ నూరిన్, మారేపల్లి సుశీల, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన నిరంతర ప్రక్రియ

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల ప్రజా పాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలం నరసింహులపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామంలో అభయ హస్తం పథకాల దరఖాస్తుల ప్రక్రియను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరిశీలించి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందే ఆరు గ్యారెంటీలకు హామీ ఇచ్చిందో దానికి కట్టుబడి పథకాలను ఇప్పుడు అమలు చేస్తున్నామని, ప్రతి పథకం లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా పాలన కార్యక్రమం దరఖాస్తు చేసుకుంటున్న మహిళలను వివరాల అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులని ఎంపిక చేయాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోలేకపోతే మళ్లీ గ్రామ పంచాయితి కార్యదర్శి కి దరఖాస్తు చేసుకోగలరని పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి, దూలం సమ్మయ్య గౌడ్, సాహెబ్ హుస్సేన్, మేక వీరయ్య, జైపాల్ రెడ్డి, పైడికుమార్, సంపత్, గంధం బాలు, హిజాజ్, పెద్ది సంపత్ రెడ్డి, శీలం నర్సింహారెడ్డి, జడల శ్రీకాంత్ తో పాటు సంధి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని పలు వార్డులలో గురువారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలనూ నియోజకవర్గం ప్రజలు ప్రతి ఒక్క కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం వారి వెంట వచ్చిన మున్సిపల్ చైర్మన్ సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆరు గ్యారంటీ పథకాలను పట్టణంలోని ఇరవైఆరు వార్డుల ప్రజలు పథకాలలో ఎవరికి ఏది అవసరమో దానికి రైట్ మార్క్ పెట్టుకొని ప్రతి ఒక్కరు సిలిండర్, కరెంటు, మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ, గృహ జ్యోతి, పథకాలను లబ్ధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పట్టణ ప్రజలు, మరియు డి.ఈ, ఏ.ఈ లు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాచపల్లిలో శ్రీరామ అక్షింతలు పంపిణీ

**సూర్య, ఇల్లందకుంట**



అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలను గురువారం రాచపల్లి గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయంలో పూజించి వాటిని గ్రామంలో పంపిణీ చేయడం జరుగుతున్నది. ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ధూప దీప నైవేద్యాలతో స్వాగతం పలికారు. వీధులన్నీ జైశ్రీరామ్ నామాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో రాచపల్లి శ్రీరామ భక్తులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభినందన, ఆశీర్వాద సభ

**సూర్య-గోదావరిఖని:**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను గురువారం ఇంటర్-డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐ.పి.ఎఫ్) కు చెందిన పాస్టర్లు అభినందనలు తెలుపడంతో పాటు ఆశీర్వదించారు. ఈ మేరకు పట్టణంలోని లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రాంతాన్ని మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా మార్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేయనున్నట్లు తెలిపారు. క్రైస్తవులకు కావలసిన నూతన బరియల్ గ్రౌండ్, క్రైస్తవ భవన్, పాస్టర్ల గౌరవ వేతనం, ఇతరత్రా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను ఐ.పి.ఎఫ్ కమిటీ సభ్యులు పూలమాల వేసి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. ఐ.పి.ఎఫ్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎం.ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, ఐ.పి.ఎఫ్ జనరల్ సెక్రెటరీ పాస్టర్ జి. థామస్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ కె.లాజరస్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ పి.ఇశ్రాయేలు, ట్రెజరర్ పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు నెల్సన్, గాబ్రియేల్, సమూయేల్, అభిషేక్ పాల్, జాన్ వెస్లీ తదితరులతో పాటు పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సన్నిధికి పాదయాత్రగా వెళ్లిన యువకుడు

**సూర్య, మేడిపల్లి**

అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలు పొందాలని కోరుతూ మండలంలోని కాచారం గ్రామానికి చెందిన అనుదీప్ అనే యువకుడు వేములవాడ రాజ రాజేశ్వర స్వామికి మొక్కుకొన్నడు.అట్టి మొక్కులను చెల్లించటానికి గురువారం రోజు అనుదీప్ వేములవాడ కు కాచారం గ్రామం నుంచి వేములవాడ కు పాదయాత్ర గా బయలుదేరి రాజన్న మొక్కులను చెల్లించు కొన్నాడు.వేములవాడ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆది శ్రీనివాస్ వీరాభిమాని అనుదీప్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అనుదీప్ కు అభినందనలు తెలిపారు.



## పురుగుల మందు త్రాగి వ్యక్తి మృతి

**సూర్య, ఇల్లందకుంట**



పురుగుల మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన నందికొండ కుమారస్వామి(45)కి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు కూతుర్ల వివాహ ఖర్చులకై రూ. 3,50,000 అప్పు చేయగా అట్టి అప్పు ఎలా తీరుతుంది అని బాధపడుతూ మద్యానికి బానిసైనాడు. అయితే బుధవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో పురుగుల మందు సేవించిన అతన్ని గమనించిన అతని భార్య హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోగా పరీక్షల అనంతరం డాక్టర్లు సీరియస్ గా ఉందని చెప్పి ఎంజీఎం వరంగల్ కు తీసుకుపోమనగా వారు అతని ఎంజీఎం కి తరలించి చికిత్సను అందించినప్పటికీ ఫలితం లేకపోయింది సుమారు గురువారం ఉదయం 3-48 గంటలకు అతడు చనిపోయాడని అతని భార్య నందికొండ రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అమృత సరోవర్ సంతృప్తికరం

**- వెంకట్రావుపేటలోని కేశవరావు చెరువు పరిశీలన**

**సూర్యకోనరావుపేట**

ఉపాధిహామీ పథకం కింద కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట లో చేపట్టిన పనులను గురువారం కేంద్ర జలశక్తి బృంద సభ్యులు గణేష్ కుమార్, బన్వర్ లాల్, లక్ష్మీనారాయణ,దామోదర్ లు పరిశీలించారు. ఉపాధిహామీ పనుల్లో భాగంగా చెరువు పూడికతీత పనులు చేయగా చెరువు నిండి జలకళను సంతరించుకోవడంతో కేంద్ర బృందం సర్పంచ్ సంతోష్ ను,ఉపాధిహామీ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నక్క శ్రీనివాస్, అడిషనల్ డీఆర్డీఓ మదన్ మోహన్, ఎంపీడీవో రామకృష్ణ, అడిషనల్ పీడీ రవికుమార్, ఏపీఓ శ్రీనివాస్, సీసీ శోభ, టీఏ జ్యోతి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీ ఆత్మహత్య

**సూర్య రుద్రంగి**



సంతానం కలగడం లేదని బాధతో మనస్తాపం చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల రుద్రంగి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన పాండ్రు అనే వలస కూలీ గత కొద్ది సంవత్సరాలుగా కూలీ పనిచేసుకుంటు నివాసముంటున్నాడు. ఇతనికి ఇద్దరు భార్యలు మొదటి భార్యకు సంతానం కలగడంలేదని,రెండో వివాహం భీమ్లా ను వివాహం చేసుకొని రుద్రంగిలో నివాసం ఉంటున్నాడు. రెండో భార్య కూడా సంతానం కలగడం లేదని మనస్థాపంతో బుధవారం అర్ధరాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.రెండో భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజేష్ తెలిపారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

**- సొల్లు బాబు**

**సూర్య, హుజురాబాద్**

ప్రజలకు ఉపయోగంగా ఉండడం కోసం ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సొల్లు బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో పలువురిని కలుసుకొని దరఖాస్తు లు అందజేయాలని ఆయన కోరారు. 6వ తేదీ లోగా తమ దరఖాస్తులను చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజాల రామ్ శంకర్, సొల్లు సునీత, పంజాల రాజకుమారి, జి. ముత్యంరాజు, అనిత తదితరులు పాల్గొన్నారు.

